

# ఆశ

మజ్జి శ్రీకృష్ణ

ఆ రోజు మంచి రోజు-
నాకు మంచి జరిగింది కనుక-
అదీ - ఉద్యోగం వచ్చిందని తెలిసిన రోజు కనుక-
ఆర్.టి.సి. కండక్టర్ ఉద్యోగం-
ట్రైనింగ్‌కి రమ్మనమని పిలుపు-
అంబారి ఏనుగు నెక్కినంత ఆనందం-
పదవి దక్కినంత పరవశం-
మర్నాడు రమ్మనమన్న చోటికి వెళ్ళాను-
అక్కడ నా వంటి వారు మరి కొంతమంది-
ప్రతివాని కంటిలో వెలుగు-
చిన్న క్లాస్ రూము-
ఒక పెద్దాయన వచ్చి పరిచయం చేసుకున్నారు-
అడిగిన క్వాలిఫికేషన్ కంటె ఎక్కువ చదివిన వాళ్ళే అంత...
వారం రోజులు జరిగిన థియరీ క్లాస్‌ల సారాంశం ఇది-
"కండక్టర్ అయినా, కలెక్టర్ అయినా, ఏనాడయితే తన విద్యుక్త ధర్మాన్ని కరక్ట్‌గా నిర్వర్తించడో, ఆ రోజు నుండి వాడు మానసికంగా చచ్చినట్లే"
మర్నాడు అందర్నీ ప్రొ-కండక్టర్స్‌ని చేసారు-
అంటే, ఒక సీనియర్ కండక్టర్ వెనుక పంపిస్తారు-
ఆయనను మార్గదర్శిగా చేసుకుని-
మెళుకువలు- పద్ధతులు నేర్చుకుని-
తర్వాత అసలైన కండక్టర్‌లాగా లైన్‌కి వెళ్తాము-
నేను ఎవరితో వెళ్ళాలో నిర్ధారించబడింది-
నా పాకెట్ మనీ ఎంతో ధృవీకరించబడింది-
నా మార్గదర్శి పేరు నాయుడు-
మీసాల వలనేమో, నాయుడులానే వున్నాడు-
ఆయన సామగ్రి-సంచి పట్టుకుని-
నన్ను ఫాలో అవమన్నాడు-
మధ్యలో చిన్న కిళ్ళీకొట్టు-
కొట్టువాడ్ని పిలచి వంద నోటు ఇచ్చాడు- ఇస్తూ,
"ఈ రోజు డ్యూటీని ఏభై రూపాయలకి కొన్నాను. తిరిగి అంతకంత రాబట్టాలి- అంత లగేజి దయ, నా దగ్గరున్నట్లు రాయించిన సొమ్ము ఇది. నీ దగ్గరుంచు, రాత్రికి డ్యూటీ దిగి తీసుకుంటాను"
నాయుడి మాటలు విన్నాక-
ఆయన తీరు అర్థం అయ్యాక-
నా మనసు కొంచెం కలత చెందింది-
సమయం మధ్యాహ్నం 2 గంటలు-
కాంప్లెక్స్ నుండి బస్ బయల్దేరింది-
నాయుడి ప్రక్కనే కూర్చున్నాను-
పది మంది ప్రయాణికులెక్కారు-
లగేజి ఏమి పడలేదు-
డ్రైవర్‌తో-
"తొందరగా పోనీ-
సంత టైంకి చేరిస్తే మన పంట పండినట్లే"
నాయుడి కేకలు-
మార్గమధ్యంలో అక్కడక్కడ [వొరి] చేతుల్తో కొందరు బస్‌ని ఆపమన్నారు-
బస్ మాత్రం ఆగలేదు-
తిన్నగా సంతలో ఆగింది-
డ్రైవర్ దిగి టీ కొట్టుకు పోయాడు-
నాయుడు లగేజి వేటలో పడ్డాడు-
సంతకి జనాలు చేరలేదు-
కొనేవాళ్ళు-
అమ్మేవాళ్ళు-
పలుచగా వున్నారు-
అరగంటయినా అరడజను మంది ఎక్కలేదు-
అర్ధణా లగేజి చేరలేదు-
నాయుడి కళ్ళకు హుషార్ లేదు-
చిరాకు, కోపం కలసి వచ్చేస్తున్నాయి-
ఇంతలో-
మా ప్రక్కసీట్లో ఒక కొండ జాతి స్త్రీ అరుపులు-
"అన్నలకి కోపమొస్తే ఎప్పుడూ ఇంతే- సంత కూడకుండా చేస్తారు-
మర్లావారం వరకూ ఏం తినటం, ఈ పోలీసులు మరీను,
ఎవడ్నో ఒకడ్ని జైల్లెట్టి మా కొంపముంచుతారు, ఎలాగూ వదిలేస్తారు- ఛీ- అందరూ కలసి మా బతుకుల్తో
ఆడుకుంటున్నారు- మా జన్మంత దరిద్రం ఇంకొకటిలేదు- ఛీ ఛీ"
మాకు ఇప్పుడు పరిస్థితి అర్థం అయ్యింది-
డ్రైవర్ నడుపనంటాడు-
నాయుడు పోనీమంటాడు-
పాపం పాసింజర్లు నిమిత్తమాత్రులు-
నాయుడికి డబ్బు గుర్తుకొచ్చింది-
తిరిగి వచ్చేటప్పుడు లగేజి పడకపోతుందా?-
ఆశ సముద్రం వంటిది-
బస్ ముందుకు కదిలింది-
ఇంతలో-
బస్‌ని ఎవరో బాదుతున్నచప్పుడు-
చిత్తూరు నాగయ్యలాంటి ముసలోడు చేసిన చప్పుడు-
బస్ ఆగింది-
నాయుడు ఉత్సాహంగా కిందికి దిగాడు-
కారణం- ముసలోడి దగ్గర లగేజి-
"ఏమిటది?"- నాయుడు
తెచ్చిన సామాన్లే పట్టుకుపోతున్నాను బాబు- ముసలోడు

ఎంతిస్తావ్ ? -
వచ్చేటప్పుడు నాతో కలిసి పదిచ్చాను బాబు -
మోసి తెచ్చేనుకో, మిగులుతాయి - వ్యంగ్యంగా
ఎంతో దూరం కాదు బాబూ - దీనంగా
ఆ మాత్రం మాకు తెల్సుబాబూ - వెటకారంగా...
పోనీ, ఎంతిమ్మంటారు బాబూ - ఆశగా
ముసలివాడివి కనుక ఇరవై ఇచ్చుకో - చిరాగ్గా...
ముసలోడి మౌనం -
నాయుడు గంటకొట్టాడు -
ఇస్తాడో -
ఇవ్వడో -
ఇంకా బేరమాడుతాడో -
ఏదీ తేలకుండానే -
బస్ బయల్దేరింది -
ఆశగా బస్ వెనుక ముసలోడి దీనమైన ముఖం -
మరోసారి నా మనసు చివుక్కుమంది -
అక్కడక్కడ మొండి చేతుల జనాలు -
బస్ పోతూనే వుంది -
లగేజి వదిలేసుకుసున్న నాయుడి ముఖంలో ఏ మార్పులేదు -
నాకో చిన్న అనుమానం -
నాయుడ్ని అడిగితే -

"వీళ్ళ దగ్గర ఒక్కరోజు అయ్యో అని లగేజికి తక్కువ తీసుకున్నామనుకో -
అదే అలవాటవుద్ది" నాయుడి నమాధానం.
గొప్ప నీతి సూత్రం -
బ్రహ్మాండమైన వ్యాపారం[కు]తంత్రం -
భేతాళుడు చెట్టెక్కాడు -
ఏజన్సీ ప్రాంతం -
చలి వేస్తోంది -
చీకటి క్రమ్ముకుంటోంది -
బస్ నడన్‌గా ఆగింది -
ముందు సీట్లకు గుద్దుకుని ముందుకు చూసాం -
రోడ్డుకి అడ్డంగా పెద్ద చెట్టు -
దాదాపు ఒక స్త్రీ తోకలసి పదిమంది మనుమలు -
చేతుల్లో రకరకాల ఆయుధాలు -
నడుముకి బెల్టులు -
బెల్టుకి తూటాలు -
వెరసి నక్సలైట్లు -
"అందరూ కిందకి దిగండి" - ఒక వ్యక్తి కమాండ్.
కాన్వెంట్ పిల్లల్లా దిగాం -
తర్వాత కార్యక్రమాలన్నీ క్రమప్రకారం జరిగిపోయాయి -
బస్ ఆయిల్ టాంక్ నుండి ఆయిల్ తీసారు -
లోపల సీట్లను కోసి ఆయిల్ జల్లారు -
బస్‌కి నిప్పుపెట్టారు -
బస్ కాలుతున్న వెలుగులో -
వసూలయిన కాస్త డబ్బు నాయుడి దగ్గర నుండి తీను[దోచు]కున్నారు -
ఎస్.ఆర్.లో సొమ్ము ముట్టినట్లు రాసి ఇచ్చారు -


కొడుకు: నాన్నా! కాకి అరిస్తే బంధువులు వస్తారా?
తండ్రి: అవునురా?
కొడుకు: మరి వచ్చిన బంధువులు ఎలా పోతారు?
కూతురు: అమ్మ అరిస్తే.
రాంబాబు రామేశ్వరం

మమ్మల్నందర్నీ వరుసగా కూర్చోమన్నారు -
వాళ్ళంతా -
ఏక కంఠంతో -
బిగ్గరగా - బాధగా -
"మా వాడు [మీ] పోలీసుల చేతుల్లో ఉన్నాడు -
వాడ్ని మాకు ఇవ్వనంతవరకూ -
ఇలా ప్రభుత్వ ఆస్తుల్ని నాశనం చేస్తాం -
మిమ్మల్ని ఏం చేయం -"
మరి -
"ప్రభుత్వం మీ వాడ్ని మీకు ఇచ్చేస్తే, మీరు ప్రభుత్వానికి, ప్రభుత్వ
ఆస్తుల్ని ఇచ్చేస్తారా?"
ఇదేమిటి -
వాళ్ళు నావైపు చూడలేదు -
నన్ను చంపలేదు - నేను చావలేదు -
అంటే - ఆ ప్రశ్నని నేను అడగలేదన్నమాట -
నా నోటికి నేనే థేక్స్ చెప్పుకున్నాను -
ఇంతలో పెద్ద శబ్దం -
భోగి, దీపావళి కలసి వచ్చినట్లుంది పరిస్థితి -
తను నడుస్తూ తగిన సౌకర్యాన్ని ఇవ్వని బస్ -
ఇప్పుడు కాలుతూ వెలుగునిస్తున్న బస్ -
కుప్పలా కూలిపోయింది -
శవంలా కాలిపోయింది -
శవం కాలినంత వరకూ ఉండాలి -
బస్ పూర్తిగా కాలినంత వరకూ ఉన్నారు -
వెళ్ళారు....
ఇక మా పరిస్థితి -
కొంచెం దూరంలో వూరుందట -
అందరం నడుచుకుంటూ అక్కడికి చేరాం -
ప్రయాణీకులందరూ -
ఎవరి త్రోవ వాళ్ళు చూసుకున్నారు -
నేనూ, నాయుడు, డ్రైవర్ -
దిక్కులేని అనాథల్లా -
తుపాను భాదితుల్లా -
దూరంగా చిన్న దుకాణం కన్పించింది -
అక్కడకు చేరుకున్నాం -
బయట దుకాణం, లోపల ఇల్లులా ఉంది -
అందులో ఒక ఆడపిల్ల -
వయసు ఉంటుంది ఓ పన్నెండు -
నమయం రాత్రి ఎనిమిది కావస్తోంది -
ఆ పాప పేరడిగాను -
అప్పుడు తెల్సింది ఆమె 'మూగది' అని -
దేవుడికి చిరాకుగా ఉన్నప్పుడు ఇలాంటి వాళ్ళకి జన్మనిస్తాడేమో....
మా అవస్థ గమనించింది గాబోలు -
ముందు ముగ్గురికి టీ ఇచ్చింది - సోదరిలా...
ఆకలి సైముకి అన్నం పెట్టింది - తల్లిలా...
పడుకుందుకు చాప చూపించింది - బంధువులా...
ఆ నమయం - ఆ పసిపిల్ల చూపిన ఆదరం -
మా మనసులు ఆనందంతో మూగబోయాయి -
ఎప్పుడు నిద్రపట్టిందో -
ఎవరో తలుపు తట్టిన చప్పుడు -
తృళ్ళిపడి లేచి - కళ్ళు నులుమికొని చూసాను -
నాయుడు 'ఎంతిస్తావ్' అంటూ కలవరిస్తున్నాడు -
డ్రైవర్ చలికి రోకలి బండలా చుట్టుకొని పడుకున్నాడు -
పాప అలసి, ఆదమరచి నిద్రపోతోంది -
మర్లా చప్పుడు -
గబ గబ వెళ్ళి తలుపు తీసాను -
దబేలున నా ప్రక్కన ఒక ఆకారం పడింది -
గుండె ఆగినట్లయింది -
ఆంజనేయదండకం గుర్తురాలేదు -
ఆపాదమస్తకం వణుకు -
తేరుకుని -
ఆ ఆకారం మనిషి అని తెలుసుకుని -
కాస్త స్థిమిత పడ్డాను -
"తల్లీ - వొంటరిగా ఎలా పడుకున్నావే - ఆ దేవుడు నాకు,
మిగిల్చిన ఒక్క మనవరాలిని, పైగా మూగదాన్ని -
సరిగా చూసుకోలేక పోతున్నాను -
కొంచెం దూరం అనుకున్నాను -
తక్కువ బరువనుకున్నాను - మధ్యలో తెలిసినా ఏం చెయ్యను -
అందుకే నడిచి వచ్చేసాను తల్లీ -
మూట లోనకు పట్టు" ఆయాసంతో రొప్పుతున్నాడు.
అప్పుడు గుర్తు పట్టాను -
ఆ ఆకారం -
ముసలోడు -
నంతల్లో ముసలోడు -

* * * * *

★